www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 06.07.2025 | సంపుటి : 2 | సంచిక :154 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Sunday | 06.07.2025 | volume : 2 | Issue : 154 | Pages : 8 | Cost : 2/- |




దిగిరానున్న క్రూడాయిల్ ధరలు 02





'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 99639 98364




# లైంగిక దాడుల బాధితులకు భరోసా కల్పించాలి

**చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు**

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్, జూలై 5 : స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవస రం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది.

మిగతా 2 లో

## ప్రపంచ దేశాలతో పోటీ పడే సామర్థ్యం భారత్‌కు ఉంది

- ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత
- ఏ దేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్

02



కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోకపోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు.

## దేశంలో పేదల సంఖ్య పెరుగుతోంది

- సంపద వికేంద్రీకరణ అవసరం
- రాబోయే రెండేళ్లలో రూ.1.40 లక్షల కోట్లకు టోల్ వసూళ్లు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

02





03

ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన
**మాజీ సీఎం కేసీఆర్**



**పాశమైలారం ఘటన..**

- మరో 3 మృతదేహాల వివరాలు గుర్తింపు
- కొనసాగుతున్న శిథిలాల తొలగింపు

03

03

పనివేళలను సవరించిన
**ప్రభుత్వం**



04

**ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..**

మావోయిస్టు మృతి, కొనసాగుతోన్న కాల్పులు

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు



03

అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు.



## బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు

- అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు
- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ

04

## భారీ వర్షాలు, వరదలతో హిమాచల్ అతలాకుతలం



- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్

03

## స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు


- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



02

## ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు

పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



04

## సీఎంకు బేసిన్‌లు తెలియదు.. బెండకాయలు తెలియదు

**వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే**

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న 11 గంటలకు సిద్ధంగా ఉంటా
- చర్చకు కేసీఆర్ అవసరం లేదు.. నేను చాలు
- ఎవరు రైతులకు మేలు చేశారో.. చేయలేదో తేల్చుదాం
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ ప్రతిసవాల్

03

వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనె ల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనా ల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు.



ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు.



## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు.. మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు.. అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన

హైదరాబాద్, జూలై 5 : ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు.

మిగతా 2 లో

## ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

సింగరేణి సీఎండీ బలరాం



02

www.rajamudranews.com
రాజముద్ర

# దేశంలో పేదల సంఖ్య పెరుగుతోంది

- సంపద వికేంద్రీకరణ అవసరం
- రాబోయే రెండేళ్లలో రూ.1.40 లక్షల కోట్లకు టోల్ వసూళ్లు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, జూలై 5 :** దేశంలో పేదల సంఖ్య పెరుగుతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. సంపదంతా కొంతమంది సంపన్నుల చేతుల్లో పోగుపడు తోంద న్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సంపద వికేంద్రీకరణ అవసర మని పేర్కొన్నారు. ఉ దారవాద ఆర్థిక విధానాలను అవలంబించారంటూ మాజీ ప్రధానులు పీవీ నరసింహా రావు, మన్మోహన్ సింగ్‌లను కొనియాడారు. "దేశంలో పేదల సంఖ్య పెరుగుతోంది. సంపద కొంతమంది సంప న్నుల చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. ఇలా జరగకూడదు. ఉద్యోగాలు సృష్టించే, గ్రామీణ ప్రాంతాలను వికాసం వైపు నడిపించే విధంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలి. దీనికి సంబంధించిన అవకాశాలను పరిశీలిస్తున్నాం. సంపద వికేంద్రీకరణ దిశగా కూడా అనేక మార్పులు జరిగాయి" అని గడ్కరీ తెలిపారు. జీడీపీకి రంగాల వారీ సహకారంలో అసమతుల్యాన్ని ప్రస్తావిస్తూ.. "జీడీపీలో తయారీ రంగం 22–24 శాతం, సేవల రంగం 52–54 శాతం వాటా కలిగి ఉన్నాయి. గ్రామీణ జనాభాలో 65–70 శాతం మంది భాగస్వామ్యమైనప్పటికీ.. వ్యవసాయ రంగం నుంచి 12 శాతం మాత్రమే వస్తోంది" అని చెప్పారు. "రోడ్ల నిర్మాణం కోసం 'బిల్డ్– ఆపరేట్– ట్రాన్స్‌ఫర్' విధానాన్ని ప్రారంభించినది నేనే. రహదారుల అభివృద్ధికి నిధుల కొరత లేదు. టోల్ బూత్‌ల ద్వారా ప్రస్తుతం ఏటా దాదాపు రూ.55 వేల కోట్ల ఆదాయం వస్తోంది. రాబోయే రెండేళ్లలో ఇది రూ.1.40 లక్షల కోట్లకు పెరుగుతుంది. 15 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకు చేరుకుంటుంది" అని తెలిపారు. "నిధుల విషయంలో విదేశీ సాయం లేకుండా 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇన్విట్)' బాండ్ల ద్వారా సేకరణ చేపట్టాం. దేశ ప్రజల నుంచి సేకరించిన డబ్బుతో రోడ్లు నిర్మిస్తున్నాం. రూ.100 ఉన్న షేర్ విలువ ఇప్పుడు రూ.160కి పెరిగింది" అని వెల్లడించారు.

## ప్రపంచ దేశాలతో పోటీ పడే

# సామర్థ్యం భారత్‌కు ఉంది

- ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత
- ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్




**న్యూఢిల్లీ, జూలై 5 :** కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోకపోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ పడగలిగే సామర్థ్యం ఉందని తాము విశ్వసిస్తున్నామన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.



# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

### మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 5 :** కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ– హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, జూలై 5 :** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు–2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్దతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ– తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ– ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ– తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

## ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి

### రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జూలై 5 :** ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు– పేర్కొన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్‌వో, వీఆర్ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

# మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

**వరంగల్, జూలై 5 :** మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ– ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ– పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయండి

- ఆరు నెలలు దాటినా చిత్తశుద్ధి ఏదీ
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ లేఖ

**హైదరాబాద్, జూలై 5 :** ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని .రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ–లను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీ–లు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజులైనా అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీ–ల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీ–ని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# కోరుట్లలో బాలిక దారుణహత్య



**కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. ఐదేళ్ల బాలిక గొంతు కోసి అతికిరాతకంగా హత్య చేశాడో దుండగుడు. కోరుట్ల పట్టణానికి చెందిన బాలిక శనివారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. దీంతో తల్లిదం డ్రులు, స్థానికులు బాలిక కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో సమీపం లోని ఓ ఇంట్లోని బాత్రూంలో బాలిక శవమై కనిపించింది. బాత్రూమ్‌లోనే బాలిక గొంతు కోసి చంపేసినట్లు తల్లిదండ్రులు గుర్తించారు. బాలిక మృతదేహం లభించిన ఇంటి యజమాని పరారీలో ఉన్నాడు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# బాచుపల్లిలో భర్తను హత్య చేసిన భార్య



**నిజాంపేట:** మద్యం తాగి వచ్చి నిత్యం తనను వేధిస్తున్నాడనే కారణంతో ఓ ఇల్లాలు భర్తను గొంతు నులిమి హత్య చేసిన సంఘటన హైదరాబాద్ నగరంలోని బాచుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆ ఘటనను సాధారణ మరణంగా చిత్రీకరించేందుకు ఆమె చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. 2014లో మహబూబ్‌నగర్ జిల్లా రామకృష్ణయ్య పల్లికి చెందిన అంజిలప్పతో రాధ అనే మహిళకు వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. గతంలో వీరు ముంబయితో పాటు నగరంలోని మణికొండలో నివాసం ఉన్నారు. ఇటీవల నిజాంపేటలోని ఓ నిర్మాణ సంస్థలో కూలీలుగా చేరారు. అక్కడే గుడిసెలో ఉంటున్న వీరికి తరచూ గొడవలు జరిగేవి. అంజిలప్ప నిత్యం మద్యం తాగి ఆమెను అనుమానిస్తూ ఉండేవాడు. ఈక్రమంలో విసుగు చెందిన రాధ గత నెల 22న అర్ధరాత్రి మద్యం మత్తులో ఉన్న భర్త గొంతు నులిమి హత్య చేసింది. ఆ తర్వాత తన భర్త హఠాత్తుగా చనిపోయాడు అంటూ అందరినీ నమ్మించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించింది. అంత్యక్రియలు నిర్వహించే సమయంలో మృతుడి బంధువులకు అనుమానం వచ్చి స్థానికంగా ఉన్న నారాయణపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాచుపల్లికి కేసును బదిలీ చేశారు. ఈమేరకు పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో భర్తను రాధ హత్య చేసినట్లుగా తేలడంతో న్యాయస్థానంలో హాజరుపరిచారు.


# చిన్నారులు, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ–లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు–గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

(మొదటిపేజీ తరువాయి)



ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.



# ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

### సింగరేణి సీఎండీ బలరాం

**హైదరాబాద్:** వర్షాకాలంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశించారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. సింగరేణి పరిధిలోని ఏరియాల ప్రగతిపై సంబంధిత జీఎంలతో సీఎండీ సమీక్షించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాలపై చర్చించి జీఎంలకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్‌కు సంబంధించిన పర్యావరణ, అటవీ అనుమతులకు ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతి ఏరియాలో సీహెచ్‌పీలతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్మికుల రక్షణకు సంబంధించి గనుల్లో రక్షణ ఆడిట్‌లను నిర్వహించాలన్నారు. ఎక్కడా లోపాలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సేఫ్టీ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడంపై అధికారులు, కార్మికులను సీఎండీ అభినందించారు.

# సీఎంకు బేసిన్‌లు తెలియదు.. బెండకాయలు తెలియదు

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న 11 గంటలకు సిద్ధంగా ఉంటా
- చర్చకు కేసీఆర్ అవసరం లేదు.. నేను చాలు
- ఎవరు రైతులకు మేలు చేశారో.. చేయలేదో తేలుద్దాం
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ ప్రతిసవాల్



**హైదరాబాద్, జూలై 5 :** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు.

### మీకు కేసీఆర్ అవసరం లేదు.. నేను చాలు..

కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణకు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎం కు బేసిన్‌లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిర మ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.

### 8న సోమాజిగూడా ప్రెస్ క్లబ్‌కు రండి.. చర్చిద్దాం..

బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధంగా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10, 15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీలో టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టుగా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు

**హైదరాబాద్, జూలై 5 :** అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.



## పాశమైలారం ఘటన..

### మరో 3 మృతదేహాల వివరాలు గుర్తింపు

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనలో మరో 3 మృతదేహాల వివరాలను గుర్తించారు. ఇద్దరు బిహార్, ఒకరిని ఒడిశా కార్మికులుగా అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు 36 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. సిగాచీ బాధితుల కోసం ఘటనాస్థలికి బిహార్ నేతలు చేరుకున్నారు. సహాయ కేంద్రం వద్ద బాధిత కుటుంబాలతో బిహార్ ఎంపీ, నేతలు మాట్లాడారు. సిగాచీ పరిశ్రమలో శిథిలాల తొలగింపు ఆరో రోజు కొనసాగుతోంది. ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది భవన శిథిలాలు తొలగిస్తున్నారు. మరోవైపు, ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మున్మున్ చౌదరి మృతిచెందారు. దీంతో భారీ పేలుడులో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 40కి పెరిగింది.

#### కొనసాగుతున్న శిథిలాల తొలగింపు

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో శిథిలాల తొలగింపు ఆరో రోజు కొనసాగుతోంది. ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది భవన శిథిలాలు తొలగిస్తున్నారు. గుర్తు తెలియని 5 మృతదేహాలు పటాన్‌చెరు ఆసుపత్రిలో ఉన్నాయి. వివిధ ఆసుపత్రుల్లో 23 మంది కార్మికులు చికిత్స పొందుతున్నారు. మరోవైపు రెస్క్యూ ఆపరేషన్‌పై వస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలు బాధితులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రక్రియ ముగిసిందని పోలీస్‌శాఖ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించగా.. రెవెన్యూ అధికారులు మాత్రం ఆపరేషన్ కొనసాగుతోందని పేర్కొనడం గమనార్హం.

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన మాజీ సీఎం కేసీఆర్



**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చర్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రి లో చేరారు. బ్లడ్ షుగ ర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో ఈరోజు ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని కేసీఆర్‌కు వైద్యులు సూచించారు. తర్వాత మళ్లీ పరీక్షలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వైద్య పరీక్షల కోసం గురు, శుక్రవారాల్లో మరోసారి కేసీఆర్ యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు.

## పనివేళలను సవరించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూలై 5 :** వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు దుర్మరణం

**అదిలాబాద్ :** ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్ సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్



**సిమ్లా, జూలై 5 :** హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు– సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.



## అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, జూలై 5 :** ఉస్మానియా యూనివర్సిటీ– పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు– గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు– ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

## దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ

### ఒకేషనల్ కోర్సులకు దరఖాస్తులు

**హైదరాబాద్, జూలై 5 :** దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6805895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క



**హైదరాబాద్, జూలై 5 :** కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ–ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీఆర్ కు అర్థం కానట్లు– ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు– చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డెడ్‌లైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

## అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

### చర్చ ప్రెస్ క్లబ్‌లో పెడతారా

- కెటిఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి



**హైదరాబాద్, జూలై 5 :** తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్ఎస్ సిద్దంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ కెసిఆర్ అందుకు సిద్దంగా లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి మీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మీరు పరిపాలించారు. ఇప్పుడు అదే మీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ మీద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణల ముందు... మీ గతాన్ని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్ధతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గడ్డం పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

రాజముద్ర
www.rajamudranews.com
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా?



బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా.. అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరవివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు.

నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ద కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్మలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు.

కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి.. ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్దతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

## బిజెపి విధానాలు నచ్చని వారు

# పార్టీని వీడినా నష్టం లేదు

- అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు
- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్, జూలై 5 :** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు.

### ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పుడు ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు.

### బీజేపీ ఎప్పుడూ మోసం చేయదు

బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్ర రావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీలు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

# ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు

### పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



**యూఎస్ :** ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు. అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్–ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు.

### వారసత్వ ఆస్తి కేసులో

# సైఫ్‌కు చుక్కెదురు

### ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత



**భోపాల్, జూలై 5 :** దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు–ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహ మాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు–ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబ సభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.



# మైసూరులో దారుణం..

### రక్తపు మడుగులో పడి ఉన్న యువతికి తాళి కట్టిన ప్రేమోన్మాది

**మైసూరు:** కర్ణాటకలోని మైసూరు సమీపంలో ఓ ప్రేమోన్మాది దారుణానికి పాల్పడ్డాడు. ఉన్మాదంతో చెలరేగిన యువకుడు.. యువతిని దారుణంగా హత్య చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. పాండవపురానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నానంటూ అభిషేక్ గత కొంతకాలంగా ఆమె వెంటపడుతున్నాడు. తనను ప్రేమించాలంటూ శనివారం సాయంత్రం యువతిని బలవంత పెట్టాడు. ప్రేమించేందుకు నిరాకరించిన యువతి.. తన జోలికి రావొద్దని అభిషేక్‌ను గట్టిగా మందలించింది. దీంతో ఆగ్రహానికి గురైన అభిషేక్ వెంటతెచ్చుకున్న చాకుతో గట్టిగా పొడవడంతో ఆమె స్పృహతప్పి పడిపోయింది. రక్తపు మడుగులో పడి ఉన్న యువతితో అభిషేక్ దారుణంగా వ్యవహరించాడు. ఆమె మెడలో తాళికట్టి సెల్ఫీ తీసుకుని మురిసిపోయాడు. అనంతరం ఆమెను సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించాడు. యువతి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో భయపడి అక్కడినుంచి పరారయ్యాడు. కాగా, చికిత్స పొందుతూ ఆమె శనివారం మృతి చెందింది. అభిషేక్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ ఘటన మైసూరు వాసులను కలచివేసింది.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

### మావోయిస్టు మృతి, కొనసాగుతోన్న కాల్పులు

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో మావోయిస్టు మృతిచెందినట్టు గుర్తించి స్వాధీనంచేసుకున్నారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిసర్వ్ గార్డ్), (ఎస్‌టీఎఫ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్) బలగాలకు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పుల కొనసాగుతున్నాయి. కాల్పుల ఘటనపై ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

### డిజిటల్ అరెస్టు పేరిట రూ.53 లక్షలు

# కాజేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్:** నగరంలోని అమీర్‌పేటకు చెందిన 77 ఏళ్ల వృద్ధుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ. 53 లక్షలు కాజేశారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో నగదును కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. గత నెల 18న ఢిల్లీ డీసీపీ రాజీవ్ కుమార్ పేరుతో బాధితుడికి ఫోన్ వచ్చింది. వృద్ధుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు.. మనీలాండరింగ్ కేసు నమోదైందని చెప్పారు. అరెస్టు వారెంట్ జారీ అయిందని.. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తామని బెదిరించారు. నగదు ఫ్రీజ్ చేయమని సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ ఇచ్చినట్లుగా వృద్ధుడిని నమ్మించారు. దీంతో భయపడిపోయిన వృద్ధుడు.. తనపై కేసు నమోదు చేయొద్దని కోరాడు. తన ఖాతాలోని నగదు ట్రాన్స్‌ఫర్ చేయాలని, తనిఖీ చేసి తిరిగి జమ చేస్తామని నేరగాళ్లు నమ్మించారు. వాళ్లు చెప్పినట్లుగానే వృద్ధుడు రూ. 53 లక్షలు పంపించాడు. అనంతరం వీడియో కాల్ కట్ చేశారు. ఆ తర్వాత నేరగాళ్ల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ

# వృద్ధుడికి 2.03 లక్షలు టోకరా



**హైదరాబాద్:** క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ హైదరాబాద్‌లోని షేక్‌పేటకు చెందిన 67 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కస్టమర్ కేర్ నుంచి మాట్లాడుతున్నామంటూ వృద్ధుడికి వీడియో కాల్ చేశారు. క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, స్క్రీన్ షేరింగ్ ఇవ్వాలని లింక్ పంపారు. కాల్‌లో ఉండగానే వివరాలు ఎంటర్ చేయాలని సైబర్ నేరగాళ్లు వృద్ధుడికి చెప్పారు. వివరాలు ఎంటర్ చేయగానే.. లిమిట్ 2.5 లక్షలకు పెరిగిందని.. 24 గంటల్లో అప్‌డేట్ అవుతుందని చెప్పి ఫోన్ కట్ చేశారు. వెంటనే రూ.2.03 లక్షలు ఖాతా నుంచి డెబిట్ అవ్వడంతో వృద్ధుడు ఆందోళనకు గురయ్యాడు. మోసపోయానని గ్రహించి హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

### స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

**యాదగరిగుట్ట, జూలై 5 :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శన కు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.



## ఎమ్మార్పీఎస్ పులిగిల్ల గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**వలిగొండ రాజముద్ర న్యూస్:** ఈ నెల 7న జరుగు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగల మహాత్ముడు మహా జననేత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం కోసం శనివారము రోజున వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది. వలిగొండ మండల ఇంచార్జ్ నల్ల స్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బీరు మహేందర్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి బిరు మహేందర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేసి విజయం సాధించినందుకు గర్వంగా ఉందని సమాజంలోని అన్ని వర్గాల కోసం పోరాటం చేసిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ, వృద్ధులు వితంతువుల పెన్షన్, వికలాంగుల పెన్షన్ పెంపు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని అన్నారు, జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని వర్గాల ప్రజలను సమీకరించి విజయవంతం చేయాలని కోరారు. సమావేశం అనంతరం పులిగిల్ల గ్రామ నూతన కమిటీని కూడా జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా వేముల చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల బిక్షపతి, కార్యదర్శులు వేముల ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా, సలహాదారునిగా మంద రాజును నియమించడం జరిగింది అదేవిధంగా ఎమ్మెస్ ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షునిగా వేముల అమరేందర్ ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల మల్లేశం, కార్యదర్శిగా పల్లెర్ల వెంకట్, బొడ్డు అనిల్ ,గౌరవ అధ్యక్షునిగా మంద భరత్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పోచంపల్లి మండల ఇన్చార్జి సందెల శ్రీను మాదిగ, సీనియర్ నాయకులు పల్లెర్ల నరసింహ మాదిగ, వేముల నాగరాజు,పల్లెర్ల మహేష్ ,వేముల నర్సింగరావు, మామిడి సురేష్, బొడ్డు మధు , బండారి రాజు బండారి అనిల్ సంఘపాక సాయి పల్లెల ప్రవీణ్ పల్లెల్లో ప్రసాద్ పల్లెల్లో రాఘవ్ వేముల ఇమాన్యుల్ వేముల కృష్ణ పల్లెర్ల మధు, మంద సామెల్, పల్లెర్ల నరసింహ ,బొడ్డు బిక్షపతి, పెంటయ్య పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- విద్యార్థుల గోడు ప్రభుత్వానికి పట్టదా
- వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూనియర్ కళాశాల బయట పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలన్నారు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరకు వస్తావున్న పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని ఆరోపించారు స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వక ఫీజులు కట్టాలని యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రవేట్ కళాశాలలో చదవలేక డ్రాప్ అవుట్ అవుతున్న పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరిగింది లేకపోతే ఎస్ఎఫ్ఐగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్ నాయకులు చింటూ సాయి మనోజ్ పాల్గొన్నారు.



## పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

- పెండింగ్ పెన్షన్లు, కార్పొరేషన్ బలోపేతం కోసం తహసీల్దార్లకు వినతిపత్రాలు
- స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలి
- ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** ఎన్‌పిఆర్‌డి వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారు. వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి వలిగొండ మండలం అధ్యక్షురాలు బర్ల పార్వతి, ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సోలామితి, ఎదురుగట్ల అంజమ్మ జక్క సుధర్మారెడ్డి తదితరు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డికి ఆత్మీయ సన్మానం

**సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్, వారి బృందం**



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సమాజంలో జరిగే అవకతవకలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేవిధంగా జర్నలిస్టులు కృషి చేయాలని పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కోఆర్డినేటర్ గా నూతనంగా ఎన్నికైన రావు నాగిరెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొడిగె కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... నవ సమాజ నిర్మాణానికి జర్నలిస్టులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రజలకు మరింతగా మేలు జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. నూతనంగా ఎన్నికైన మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆత్మీయ సన్మానంలో గున్నాల అశోక్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి, దుబ్బాక ఆంజనేయులు గౌడ్, చిలుముల శంకర్ రెడ్డి, చిలుముల మల్లికార్జున్ రెడ్డి, సతీష్, రాపల్లి వేణు, నందు తదితరులు పాల్గొన్నారు.

## మతపరమైన ఐక్యతకు ప్రతీకగా మొహర్రం ఉత్సవాలు

**మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

- మొహరం వేడుకలలో పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, పలువురు నాయకులు



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొహర్రం వేడుకలు కులమత భేదాలు మరిచి, అందరూ కలసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం పీర్జాదిగూడ ఓల్డ్ విలేజ్‌లోని పురాతన అషూర్ ఖానా ప్రాంగణంలో మొహర్రం సందర్భంగా మొహమ్మద్ హసన్, హుస్సేన్ త్యాగాలను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన పీర్లను మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఆకుల మధుకర్ లు దర్శించుకుని పీర్ల వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో హిందూ ముస్లిం సోదరులు సమానంగా పాల్గొని, మతాలకు మించిన మానవతా విలువలు సజీవంగా ఉన్నాయని చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, జావీద్ ఖాన్, మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని పాషా, ఆకుల మధుకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గద్వాల్ పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు**



**ఆలేరు రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శనివారం, ఈ నెల 13 14న గద్వాల పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య, పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లతో మైనార్టీల ఇండ్లు కూల్చివేత చేస్తున్నారు. విద్వేష, విష బీజాలు ప్రజల మదిలో నాటుతున్నది. మరోవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరణ చేయాలని ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవితాలను, ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించి మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహాలు, అపార్థాలని దూరం చేసి మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేశ ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించి లౌకికవాదాన్ని, మత సామరస్య విధానాలను ముందుకు తీసుకెళ్లి దేశ ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించ వలసిన బాధ్యతను ఆవాజ్ గుర్తించింది. ఈ విషయాలకు సంబంధించిన సమస్యల గురించి తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలు గద్వాల పట్టణంలో జులై 13, 14వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ ఆవాజ్, జిల్లా నాయకులు ఏం ఏ మతిన్, ఎండి అఖిల్, ఎండి బద్రుద్దీన్, ఎండి యూసుఫ్, ఎండి అఫ్రిది, ఎండి ఇమ్రాన్, ఎండి షబ్బీర్, ఎండి అమీర్, ఎండి నయీమ్, ఎండి హర్షద్, ఎండి యూసుఫ్, హిందీ బాబా తదితరులు పాల్గొన్నారు

## గ్రామగ్రామన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం : సోమారపు శంకర్




**బీబీనగర్, రాజముద్ర న్యూస్ :** ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ఈరోజు బీబీనగర్ మండల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగ్ రావు మాదిగ అధ్యక్షత న జరిగింది. ఈ సమావేశానికి అతిథి గా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీబీనగర్ మండల ఇంచార్జ్ ఇటుకల దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమరం శంకర్ మాదిగ మాట్లాడుతూ జులై 7 1994 ఈదుముడి గ్రామం నుండి మొదలైన ఉద్యమం నేటికి 31 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బీబీనగర్ మండలం ఉన్న ప్రతి ఒక గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ను అలాగే పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న జన్మదిన కార్యక్రమ లను ఘనంగా జరపాలని కోరారు. ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఎమ్మార్పీఎస్ జండా పండుగలో పాల్గొనాలి. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మోగిలిపక సత్తయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోసుకొండ సంజీవ మాదిగ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల అమరెందర్ మాదిగ మద్దూరి జంగయ్య మాదిగ దేవరకొండ శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ బిబినగర్ పట్టణ అధ్యక్షుడు గోసుకొండ మహేష్ మాదిగ మునిగాళ్ల కృష్ణ మాదిగ దేవరకొండ రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు వగ్గు నాగరాజు మాదిగ పొట్ట వెంకటేష్ మాదిగ మీసాల మధు మాదిగ పెరుమాండ్ల వంశీ మాదిగ మునిగాళ్ల గంగయ్య మాదిగ నిరుడు యదగిరి మాదిగ లు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు ఐద్వా మద్దతు

**ఐద్వా మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు సృజన**



**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** ఈ నెల 9వ తారీకున అఖిలభారత కార్మిక సంఘాల సమితి పిలుపుమేరకు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మద్దతు తెలియజేస్తుంది అని ఐద్వా మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనేక సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి సాధించిన అనేక చట్టాలను ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను నాలుగు కోడ్లను అమలులోకి తీసుకు వస్తున్న సందర్భంగా ఈ సమ్మె చేయడం జరుగుతుంది. ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగ భద్రత, పింఛన్లు కనుమరుగవుతాయని తెలిపారు. ఎనిమిది గంటల పని దినాలు కాస్త 12 గంటలు అవుతుంది. దీనివల్ల మహిళా కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని, మోడీ ప్రభుత్వం కార్మికులను కార్పొరేట్ శక్తులకు బదిలీ చేస్తుందని అన్నారు. దేశంలో సగభాగం ఉన్న మహిళలు అటు అసంఘటిత రంగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీం వర్కర్లుగా కాంట్రాక్ట్ కార్మికులుగా తక్కువ వేతనాలకి శ్రమ దోపిడీకి గురవుతున్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఎక్కడ అమలు అవడం లేదు. ఎక్కువ పని గంటల వల్ల అటు కుటుంబ వ్యవస్థ దెబ్బ తింటుంది. మహిళల పైన లైంగిక దాడులు ఎక్కువ అవుతాయి. కావున మహిళా కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున ఈ సమ్మెలో పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల పట్ల మోడీ వ్యవహరిస్తున్న మొండి వైఖరిని తక్షణమే వెనక్కి తీసుకునే లాగా మన పోరాటం ఉండాలని పిలుపునిచ్చారు.



## సెల్ టవర్ నిర్మాణం ఆపివేయండి


**ఆలేరు సుభాష్ నగర్ కాలనీ వాసులు**

**ఆలేరు రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఏడవ వార్డు, సుభాష్ నగర్ కాలనీ వాసుల ఇండ్లకు అత్యంత సమీపంలో మొబైల్ టవర్ నిర్మాణం చేయతలపెట్టినారు. వార్డులో నివసించే ప్రజల ఆరోగ్యరీత్యా, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలపై దుష్ప్రభావం పడుతుంది కనుక, సెల్ టవర్ నిర్మాణానికి అభ్యంతరం తెలుపుచున్నాము. కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణానికి అనుమతి నిరాకరించగలరని, ఈ మొబైల్ టవర్ నిర్మాణాన్ని నివాస స్థలాలకు దూరంగా తరలించడంలో మాకు సహకరించాలని ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి, మున్సిపల్ శాఖ యాదాద్రి భువనగిరి జాయింట్ కలెక్టర్ కి, ఆలేరు మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తాళ్లపల్లి మహేష్, చాగంటి కృష్ణ, యాట విజయలక్ష్మి, చాగంటి లావణ్య, యాదగిరి, బొడ్డు కృష్ణ హరి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## ఆలేరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీ బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపిక

**ఆలేరు రాజముద్ర న్యూస్:** ఆలేరు బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినీ సుమయ్య బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల తెలిపారు. శుక్రవారం రోజున విడుదల చేసిన ఫలితాల్లోఆమె ఎంపిక అయినట్లు తెలిసిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు సుమయ్యని సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు రెండు వేల రూపాయల నగదు పురస్కారం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లి, సోదరుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ సీటు సాధించ గలిగానని సుమయ్య అన్నారు. 2024- 25 విద్యా సంవత్సరంలో 542 మార్కులు సాధించి పాఠశాల ప్రథమంగా నిలిచింది.



## ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా**

**ఆలేరు రాజముద్ర న్యూస్:** జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పటికీని ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్ట్ లకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ నబి తదితరులు పాల్గొన్నారు.



## ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## సొరంగాలు, వంతెనలు ఉండే మార్గాల్లో
# టోల్ ఫీజు తగ్గింపు

**న్యూఢిల్లీ :** టోల్ ఛార్జీల లెక్కింపు నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పు సొరంగ మార్గాలు, వంతెనలు, ఫ్లైఓవర్లు ఉన్న రహదారుల్లో టోల్ ఫీజు సగానికి తగ్గేందుకు అవకాశం ఉంది. ఇది వాహనదారుల ప్రయాణ ఖర్చులను తగ్గించనుంది. 2008 నాటి జాతీయ రహదారుల ఫీజు నిబంధనల కింద టోల్ ప్లాజాల్లో యూజర్ ఛార్జీలు నిర్ణయించారు. ఈ నిబంధనల్ని కేంద్రం సవరించింది. తాజా నిబంధనల ప్రకారం సొరంగాలు, వంతెనలు వగైరా నిర్మాణాలు ఉన్న జాతీయ రహదారిలో టోల్ ఫీజు లెక్క వేయడానికి కొత్త పద్ధతిని సూచించారు. సవరించిన నిబంధన ప్రకారం రహదారిపై ఉన్న నిర్మాణ పొడవును పదితో హెచ్చించి దాన్ని జాతీయ రహదారి సెక్షన్ పొడవుతో కలుపుతారు. అందులోంచి నిర్మాణ పొడవును తీసివేస్తారు. అలాగే జాతీయ రహదారి సెక్షన్ పొడవును ఐదుతో హెచ్చిస్తారు. ఈ రెండు సమీకరణాల ద్వారా లభించిన సమాధానాల్లో ఏది సంఖ్యాపరంగా తక్కువైతే దాని ప్రాతిపదికన టోల్ ఫీజు లెక్కిస్తారని ఈ నెల 2న ప్రకటించిన ఒక నోటిఫికేషన్ వెల్లడించింది. ఈ కొత్త పద్ధతి కారణంగా టోల్ ఫీజు ఆయా మార్గాల్లో గణనీయంగా తగ్గిపోతుందని జాతీయ రహదారుల విభాగం అధికారి ఒకరు తెలిపారు.

## పీఎన్‌బీ కుంభకోణం..

### అమెరికాలో నీరవ్‌మోదీ సోదరుడు అరెస్ట్



**న్యూఢిల్లీ :** భారతీయ బ్యాంకులను రూ.వేల కోట్ల మేర మోసం చేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ సోదరుడు నేహల్ దీపక్ మోదీ అరెస్టయ్యారు. భారత ప్రభుత్వం చేసిన అప్పగింత అభ్యర్థన నేపథ్యంలో అమెరికాలో ఈ అరెస్టు చోటు చేసుకుంది. రుణాల విషయంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసిన కేసులో నేహల్ మోదీ ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు చేసిన అభ్యర్థన మేరకు ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు జారీచేసింది. దాంతో గత వారం అమెరికా పోలీసులు నేహల్‌ను అదుపులోకి తీసుకున్నారు. తనపై జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసులను రద్దు చేసేలా అతడు ప్రయత్నించినప్పటికీ.. ఫలితం లేకపోయింది. దాంతో తాజాగా అతడిని అరెస్టు చేశారు. అతడికి బెల్జియం పౌరసత్వం ఉంది. నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకులో రుణాలు తీసుకొని రూ.13,500 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. 2018లో భారత్ నుంచి ఆయన పరారీ అయ్యాడు. అప్పటి నుంచి భారత దర్యాప్తు సంస్థలు ఆయన కోసం వేట ప్రారంభించాయి. భారత్‌కు అప్పగింతకు సంబంధించి నీరవ్‌కు వ్యతిరేకంగా ఫలితం రావడంతో మార్చి 19, 2019న లండన్ అధికారులు అరెస్టు చేసి జైలులో ఉంచారు. దాదాపు ఆరేళ్లుగా అతడు జైల్లోనే ఉంటున్నాడు. నీరవ్‌ను స్వదేశానికి తీసుకురావడం కోసం భారత ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటివరకు నీరవ్ మోదీ పదిసార్లు కోర్టులో బెయిల్ దరఖాస్తు చేశాడు. అన్ని సార్లు ఆయన భంగపాటుకు గురయ్యాడు. ఇక నేహల్ అప్పగింతకు సంబంధించి జులై 17న విచారణ జరగనుంది. ఆ రోజున నేహల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే వీలుంది. ఇక ఈ బ్యాంకు మోసం కేసులో నీరవ్ మామ మెహుల్ ఛోక్సీ పేరు కూడా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఆర్థిక నేరగాడిని బెల్జియం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అతడిని భారత్‌కు తీసుకురావడంపై ఏజెన్సీలు దృష్టిపెట్టాయి. ఇదిలా ఉంటే.. భారత్ అభ్యర్థన నేపథ్యంలో కొన్నినెలల క్రితం ముంబయి పేలుళ్ల కేసులో నిందితుడు తహవూర్ రాణాను అమెరికా అప్పగించిన సంగతి తెలిసిందే.

## ఘనంగా మాజీ కార్పొరేటర్
# సుభాష్ నాయక్ జన్మదిన వేడుకలు

జన్మదినం సందర్భంగా సుభాష్ నాయక్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ నాయకులు





**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిగర్వి, ప్రజాదరణ పొంది ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్న మాజీ కార్పొరేటర్ కెతావత్ సుభాష్ నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరింతగా సేవ చేసే భాగ్యం కలిగించాలని పీర్జాదిగూడ నగర 2వ డివిజన్ నాయకులు, ప్రజలు ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం సుభాష్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని 2వ డివిజన్ కార్యాలయంలో ప్రజలు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తున్న ప్రజల మనిషి, ప్రజా నాయకుడు సుభాష్ నాయక్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో వారు రాజకీయంగా అంచలంచలుగా ఎదిగి అనేకమైన ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తండా శ్రీనివాస్ గౌడ్, పలువురు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌పై అతిపెద్ద వైమానిక దాడి

- 550 డ్రోన్లు, 11 క్షిపణులు ప్రయోగించిన రష్యా
- దెబ్బతిన్న పోలండ్ దౌత్య కార్యాలయం



**మాస్కో :** ఉక్రెయిన్‌లోని కీవ్ సహా 13 ప్రదేశాలు లక్ష్యంగా భారీగా క్షిపణులు, డ్రోన్లతో శుక్రవారం రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. ఈ దాడిలో 23 మంది గాయపడ్డారు. తాజా దాడుల్లో కీవ్‌లోని పోలండ్ దౌత్య కార్యాలయం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. పలు నివాస భవనాలు సైతం ధ్వంసమైనట్లు తెలిపింది. రష్యా 11 క్షిపణులను, 550 డ్రోన్లను తమపై ప్రయోగించిందని ఉక్రెయిన్ పేర్కొంది. వీటిలో 270 డ్రోన్లను, 2 క్షిపణులను కూల్చివేసినట్లు వెల్లడించింది.

### నిషేధిత రసాయన ఆయుధాలతో దాడి

ఉక్రెయిన్‌పై రష్యా నిషేధిత రసాయన ఆయుధాలను ప్రయోగించినట్లు నెదర్లాండ్స్ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ వెల్లడించింది. కీవ్ సైనికులను ఉక్కిరిబిక్కిరి చేసి చంపేందుకు మాస్కో వీటిని ఉపయోగిస్తోందని డచ్ రక్షణ మంత్రి రూబెన్ బ్రెకెల్‌మాన్స్ పేర్కొన్నారు. ఈ రసాయన ఆయుధాల కారణంగా ఉక్రెయిన్‌లో ముగ్గురు మరణించారని, దాదాపు 2,500 మంది గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్యశాఖ అధికారుల నివేదిక తెలిపిందన్నారు. రష్యా ఈ రసాయన ఆయుధాలను విపరీతంగా ఉపయోగించడం ఇతర దేశాలకు హానికరమేనని చెప్పారు. ఈ క్రమంలో ఆ దేశంపై పలు ఆంక్షలు విధించాలన్నారు. దీనిపై రష్యా రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. తాము ఎలాంటి రసాయన ఆయుధాలను ఉపయోగించలేదని స్పష్టంచేసింది.

### యుద్ధం ఆపే ప్రసక్తే లేదు : పుతిన్

ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే ప్రసక్తే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టంచేశారు. గురువారం ట్రంప్‌తో గంటసేపు ఫోన్‌లో మాట్లాడిన పుతిన్ కాల్పుల విరమణకు రష్యా సిద్ధంగా లేదని తేల్చిచెప్పారు. క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉషకోవ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "ఇరువురు నాయకులు యుద్ధం గురించి చర్చించుకున్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా, పుతిన్ తిరస్కరించారు" అని ఉషకోవ్ తెలిపారు. మరోవైపు.. పుతిన్‌తో జరిగిన ఫోన్ సంభాషణపై ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. "ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని పుతిన్ ఆపేలా లేరు. ఈ విషయంలో ఆయన పట్ల నేను తీవ్ర నిరాశ చెందాను" అని ట్రంప్ పేర్కొన్నారు.



## 42 ఏళ్ల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- 1983 - 84 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికను అందజేసిన విద్యార్థులు

**మద్దిరాల, రాజముద్ర న్యూస్:** సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1983-1984 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం మద్దిరాల మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. 42 ఏళ్ల తరువాత మిత్రులందరూ ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి పూల మాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులతో ఆత్మీయంగా మాట్లాడుతూ... ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ సరదాగా గడిపారు.దాదాపు 40 ఏళ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనా రెడ్డి, సోమయ్య, జయప్రకాష్, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు వనమాల నాగేశ్వర్ రావు, షేక్ షబ్బీర్, శేరి కరుణాకర్ రెడ్డి, పొలిశెట్టి లింగమూర్తి, గూడ వెంకట్ రెడ్డి, ఎం డి. యూసుఫ్, మహంకాళి ఉప్పలయ్య, ఆకుల మల్లయ్య, మామిడి వెంకన్న, వెంకటేశ్వర్లు, దారం లింగమూర్తి, శ్రీరంగనాయకీ, జ్యోతి, నాగమణి, లీలావతి,కె. శోభారాణి పాల్గొన్నారు.

## 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు



**ముంబయి:** విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధిం చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ.. నేడు ముంబయి వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన నేత రాజ్ ఠాక్రేలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయా ల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించా రు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డా రు. దక్షిణ భారతదేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ పూర్వీకులు మరాఠా సామ్రాజ్యాన్ని ఎన్ని ప్రాంతాలకు విస్తరించినప్పటికీ ఎప్పుడూ అక్కడి వారిపై మరాఠీని బలవంతంగా రుద్దలేదని రాజ్ పేర్కొన్నారు. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం ఇతర రాష్ట్రాలపై త్రిభాషా సూత్రాన్ని ప్రయోగించాలని ప్రయత్నిస్తోం దని మండిపడ్డారు. ఇప్పటికీ దేశంలోని అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టులలో అన్ని ఉత్తర్వులు ఆంగ్లభాషలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ఈ విధానాన్ని మహారాష్ట్రపై రుద్దాలని చూస్తే.. ఏం జరుగుతుందో ఇప్పటికైనా కేంద్రం తెలుసుకోవాలని హెచ్చరించారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని.. చివరికి బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే అన్నారు. అనుకోకుండానే ఆయన తమని ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని అన్నారు. ఇకపై రాష్ట్ర ఐక్యత విషయంలో తాము ఎప్పటికీ ఒక్కటిగా ఉంటామని పేర్కొన్నారు.



## వరుసగా ఢీకొన్న ఐదు బస్సులు

### అమరనాథ్ యాత్రలో ప్రమాదం

**అమర్‌నాథ్ :** అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

## 10 మంది పొరుగువాళ్ల సమ్మతిస్తేనే
# శునకాన్ని పెంచుకోవాలి

### సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ షరతు



**సూరత్:** పెంపుడు జంతువుల ప్రేమికులకు సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ అనూహ్యమైన ఆంక్షలు విధించింది. ఇంట్లో శునకాన్ని పెంచుకోవాలంటే కనీసం 10 మంది పొరుగు వారి నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) తీసుకుని సమర్పించాలని మున్సిపల్ కార్పొరేషన్ షరతు విధించింది. బహుళ అంతస్తుల భవనాల్లో శునకాన్ని పెంచుకోవాలంటే ఆ భవనం సంక్షేమ సంఘం ఛైర్‌పర్సన్, కార్యదర్శి అనుమతి తప్పని సరి అంటూ ఉత్తర్వులు జారీ చేసింది. మే నెలలో కుక్క దాడిలో ఓ చిన్నారి మృతి చెందడంతో ఈ నిబంధన విధించాల్సి వచ్చిందని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.


# కొండంత లక్ష్యం..

## ఇంగ్లాండ్ 72/3.. నాలుగో రోజు ముగిసిన ఆట



**ఎడ్జ్‌బాస్టన్:** ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమ్‌ఇండియా పట్టు బిగించింది. రెండో ఇన్నింగ్స్‌లో 64/1తో నాలుగో రోజు ఆటను ఆరంభించిన భారత్ 427/6 వద్ద డిక్లేర్ చేసింది. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 180 కలుపుకొని 608 పరుగుల భారీ టార్గెట్‌ని ఇంగ్లాండ్ ముందు ఉంచింది. ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 72/3 స్కోరుతో నిలిచింది. హ్యారీ బ్రూక్ (15లి), ఓలీ పోప్ (24లి) క్రీజులో ఉన్నారు. ఇంగ్లాండ్ ఇంకా 536 పరుగుల వెనుకంజలో ఉంది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2, సిరాజ్ ఒక వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) చేసిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (161, 162 బంతుల్లో 13 ఫోర్లు, 8 సిక్స్‌లు) సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ చెలరేగాడు. రిషభ్ పంత్ (65బీ 58 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు అలరించాడు. రవీంద్ర జడేజా (69, 118 బంతుల్లో), కేఎల్ రాహుల్ (55, 84 బంతుల్లో 10 ఫోర్లు) కూడా అర్ధ శతకాలు బాదారు. వాషింగ్టన్ సుందర్ (12) పరుగులు చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 2, షోయబ్ బషీర్ 2, బ్రైడన్ కార్స్, రూట్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.





## క్రిమినల్స్‌ను పెట్టి చంపాలనుకున్నాడు

### షమీపై మాజీ భార్య సంచలన ఆరోపణలు

టీమ్‌ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడికి వ్యక్తిత్వం లేదని, క్రూరమైన మనస్తత్వంతో తనను ఎంతగానో వేధించా డని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదే శాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదిక గా సుదీర్ఘ పోస్ట్ చేశారు. "గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం" అని హసీన్ జహాన్ రాసుకొచ్చారు. "నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టుకోగలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉంది" అని షమీని ఆమె దుయ్యబట్టారు. 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది.



## మార్కెట్లోకి 2025 డామినర్ 250, డామినర్ 400

ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన టూరింగ్ మోటార్ సైకిల్ డామినర్ అప్‌డేటెడ్ మోడళ్లను విడుదల చేసింది. 2025 డామినర్ 400, డామినర్ 250ని తాజాగా దేశీయ మార్కెట్లో లాంచ్ చేసింది. డామినర్ 250 వేరియంట్ ధరను రూ.1.92 లక్షలుగానూ (ఎక్స్ షోరూమ్), డామినర్ 400 వేరియంట్ ధరను రూ.2.39 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గానూ కంపెనీ నిర్ణయించింది. గత మోడళ్లతో పోలిస్తే వీటిలో కొన్ని మార్పులు చేపట్టారు. రెండు డామినర్ మైక్స్‌లోనూ నాలుగు రైడింగ్ మోడ్స్ ఉంటాయి. రెయిన్, రోడ్, స్పోర్ట్స్, ఆఫ్ రోడ్. ఈ మోడ్‌లను బట్టి థ్రోటల్ రెస్పాన్స్, ఏబీఎస్ ఇంటర్వెన్షన్ లెవల్స్ ఆధారపడి ఉంటాయి. డామినర్ 400లో రైడ్–బై–వైర్ లేదా ఎలక్ట్రానిక్ థ్రోటల్ కంట్రోల్ ఉంది. 250లో మాత్రం మెకానికల్ థ్రోటల్ కంట్రోల్ ఇచ్చారు. ఇందులోనూ నాలుగు ఏబీఎస్ మోడ్స్ ఉన్నాయి. పల్సర్ ఎన్ఎస్ 400 తరహాలో రెండింట్లోనూ డిజిటల్ డిస్‌ప్లే ఇచ్చారు. కలర్ స్పీడోమీటర్ ఇచ్చారు. దూర ప్రయాణాలు చేసే వాహనదారుల కోసం హ్యాండిల్ బార్‌ను కూడా మార్పు చేసినట్లు బజాజ్ తెలిపింది. ఇవి మినహా పెద్దగా మార్పులేవీ చేయలేదు. ఇక ఈ మోటార్ సైకిళ్ల ఇంజిన్ కెపాసిటీ విషయానికొస్తే.. బజాజ్ డామినర్ 400లో 373 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ అమర్చారు. ఇది 8,800 ఆర్‌పీఎం వద్ద 39 హెచ్‌పీ పవర్‌ను, 6500 ఆర్‌పీఎం వద్ద 35 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిక్స్ స్పీడ్ గేర్ బాక్స్‌తో వస్తోంది. డామినర్ 250లో 248 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఇచ్చారు. ఇది 8,500 ఆర్‌పీఎం వద్ద 26 హెచ్‌పీ పవర్‌ను, 6500 ఆర్‌పీఎం వద్ద 23 ఎన్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కూడా 6 స్పీడ్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తోంది.


## దిగిరానున్న క్రూడాయిల్ ధరలు



చమురు ఎగుమతి దేశాల సమాఖ్య (ఒపెక్‌ం) తన పంథా మార్చుకుంది. అంతర్జాతీయంగా ధరలు తక్కువగా ఉన్నప్పటికీ.. ఉత్పత్తిని మరింత పెంచాలని ఒపెక్‌ం నిర్ణయించింది. శనివారం వర్చువల్‌గా భేటీ అయిన ఆయా దేశాలు.. ఆగస్టు నెలలో రోజుకు 5,48,000 బ్యారెళ్లను అదనంగా ఉత్పత్తి చేయాలని నిర్ణయించాయి. ఈ ఏడాది మే, జూన్, జులై నెలకు గానూ రోజుకు 4,11,000 బ్యారెళ్ల చమురును అదనంగా ఉత్పత్తి చేయాలని ఆయా దేశాలు గతంలో నిర్ణయించాయి. ఇది గతేడాది ఆగస్టు ప్రణాళికలతో పోలిస్తే మూడు రెట్లు అధికం. దాంతో పోలిస్తే తాజా నిర్ణయం మరింత అధికం కావడం గమనార్హం. ఒపెక్‌ం దేశాల తాజా నిర్ణయంతో చమురు ధరలు మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. సాధారణంగా చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఉత్పత్తిని తగ్గిస్తారు. దీనివల్ల చమురుకు గిరాకీ పెరిగి ధర కూడా పెరుగుతుంది. కానీ, సౌదీ అరేబియా నేతృత్వంలోని చమురు ఎగుమతి దేశాలు ఈ ఏడాది నుంచి తమ పంథాను మార్చుకున్నాయి. అమెరికా షేల్ ఆయిల్ ఉత్పత్తిదారుల నుంచి పోటీని తట్టుకోవడానికి ఉత్పత్తిని తగ్గించడానికి బదులు మార్కెట్ వాటాను పెంచుకోవడంపై దృష్టి సారించాయి. దీంతో పాటు చమురు ఆయిల్ ధరలు తక్కువగా ఉండేలా చూడాలని ట్రంప్ నుంచి వస్తున్న ఒత్తిడి కూడా మరో కారణం. దీంతో ఎప్పటికప్పుడు ఉత్పత్తిని పెంచుతున్నాయి. ఈ కారణంగా 2025లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 8.5 శాతం మేర తగ్గుముఖం పట్టింది. అయితే, స్వల్ప కాలంలో చమురుకు గిరాకీ ఎలాంటి ఢోకా ఉండబోదన్నది ఒపెక్‌ం సభ్యులు చేస్తున్న తాజా వాదన. తదుపరి భేటీ ఆగస్టు 3న జరగనుంది.

# గూగుల్ స్టోరేజ్ నిండిపోయిందా?

## ఈ 5 ఆప్షన్లు ట్రై చేయండి




ఆండ్రాయిడ్ ఫోన్లు వాడేవారిలో నూటికి 90 శాతం మంది ఎదుర్కొనే సమస్య గూగుల్ స్టోరేజ్ ఫుల్. మన ఫోన్లో తీసుకునే ఫొటోలు, వీడియోలతో ఉచితంగా లభించే స్టోరేజీ అయిపోతుంటుంది. గూగుల్ డ్రైవ్, జీమెయిల్, గూగుల్ ఫొటోస్ వంటి గూగుల్ సర్వీసులన్నింటికీ ఈ 15 జీబీ స్టోరేజీనే ఆధారం. మరి ఈ స్టోరేజీ ఫుల్ అయితే మెయిల్స్ కూడా రాని పరిస్థితి. దీంతో అదనపు స్టోరేజీ కావాలంటే గూగుల్ వన్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. దానికి సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఈ ఐదు టిప్స్ పాటిస్తే.. ఏ చింతా లేకుండా ఫ్రీగానే 15జీబీ వాడుకోవచ్చు.

### రివ్యూ అండ్ డిలీట్

మీ గూగుల్ స్టోరేజీ నిండిపోయిందని మెసేజ్ చూపిస్తే గూగుల్ వన్ స్టోరేజీ మేనేజర్‌కి వెళ్లండి. అక్కడ దేనికెంత స్టోరేజీ అవుతోందో చూపిస్తుంది. ఏయే సర్వీసుల్లో పెద్ద పెద్ద ఫైల్స్ ఉన్నాయో రివ్యూ చేయొచ్చు. ఎక్కువ స్టోరేజీని ఆక్రమించేవాటిలో గూగుల్ ఫొటోస్ సర్వీస్ ముందు వరుసలో ఉంటుంది. అందులో అవసరం లేని పెద్ద వీడియోలు, బ్లర్ అయిన ఇమేజ్‌లు, డూప్లికేట్ ఇమేజ్‌లు, స్క్రీన్‌షాట్‌లు డిలీట్ చేయండి. (వివిధ రకాల డిలీట్ ఆప్షన్ల కోసం)

### కంప్రెస్ చేస్తే సగం ఖాళీ

గూగుల్ ఫొటోస్‌లో కంప్రెస్ చేయడం ద్వారా స్టోరేజీని సగం వరకు ఆదా చేయొచ్చు. ఇందుకోసం గూగుల్ ఫొటోస్‌లో అప్‌లోడ్ "Storage Saver" మోడ్‌ను ఎంచుకొని ఫొటోలు, వీడియోలను కంప్రెస్ చేయొచ్చు. దీనివల్ల ఇమేజ్ నాణ్యత కాస్త తగ్గినా.. చాలావరకు స్టోరేజీ ఆదా అవుతుంది. ఇప్పటికే అప్‌లోడ్ చేసిన ఫొటోలను కంప్రెస్ చేయడం కోసం photos.google.comకి మీ ఇ–మెయిల్ ఐడీతో లాగిన్ అవ్వండి. ఎడమవైపు సెట్టింగ్స్‌లో "Recover storage" ఆప్షన్‌పై క్లిక్ చేసి "Compress existing photos and videos" ఎంచుకోండి. ఇప్పటికే అప్‌లోడ్ చేసిన ఫైళ్ల స్టోరేజీ నాణ్యతకు కంప్రెస్ చేస్తుంది. ఈ ప్రక్రియ ఒకసారి చేసిన తర్వాత ఫొటోలు ఒరిజినల్ క్వాలిటీకి రావడం కుదరదనేది గుర్తుంచుకోండి.

### టేక్ ఔట్‌తో ఆల్‌క్లియర్

గూగుల్ ఫొటోస్‌లో ఫైళ్లను మీ కంప్యూటర్ లేదా ఇతర క్లౌడ్ స్టోరేజీ ప్లాట్‌ఫామ్‌ల్లో సేవ్ చేయడానికి గూగుల్ టేక్‌ఔట్ ఉపయోగపడుతుంది. ఇందుకోసం takeout.google.comకి మీ మెయిల్ ఐడీతో లాగిన్ అవ్వండి. అక్కడ చాలా ఆప్షన్లు కనిపిస్తాయి. అన్నింటినీ డీ సెలక్ట్ చేసి గూగుల్ ఫొటోస్ ఆప్షన్ ఎంచుకోండి. తర్వాత ఎక్స్‌పోర్ట్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఫైల్ ఫార్మాట్, డెలివరీ పద్ధతుల్లో ఇ–మెయిల్ ఎంచుకోండి. "Create export"పై క్లిక్ చేయండి. డేటా సైజ్ ఆధారంగా ఎక్స్‌పోర్ట్‌కు కొంత సమయం పడుతుంది. తర్వాత మెయిల్‌కు లింక్ వస్తుంది. దానిపై క్లిక్ చేయగానే మీరు కోరుకున్నచోట (డెస్క్‌టాప్, ఇతర క్లౌడ్ స్టోరేజీ) ఆ జిప్ ఫైల్స్ డౌన్‌లోడ్ అవుతాయి. అన్నీ ఎక్స్‌పోర్ట్ అయ్యాయో, లేదో చెక్ చేసుకొని పాత ఖాతా నుంచి ఫొటోలను డిలీట్ చేస్తే మళ్లీ మీకు చాలావరకు స్టోరేజీ లభిస్తుంది.

### టెలికాం కంపెనీలందించే స్టోరేజీ

టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియో ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ ప్లాన్లపై క్లౌడ్ స్టోరేజీని అందిస్తున్నాయి. జియో ఎంపిక చేసిన ప్లాన్లపై 50 జీబీ వరకు ఉచిత క్లౌడ్ స్టోరేజీని అందిస్తోంది. ఎయిర్‌టెల్.. గూగుల్‌తో జట్టుకట్టి 100జీబీ క్లౌడ్ స్టోరేజీని ఆరు నెలల పాటు ఉచితంగా అందిస్తోంది. ఆపై నెలనెలా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. లార్జ్ ఫైల్స్, ముఖ్యమైన ఫైల్స్‌ను స్టోర్ చేసుకోవడానికి ఈ క్లౌడ్ స్టోరేజీని వినియోగించుకోవచ్చు. అయితే, బ్యాకప్/ రీస్టోర్ ప్రక్రియను సులువుగా పూర్తి చేయాలంటే మొబైల్ కంటే కూడా డెస్క్‌టాప్/ ల్యాప్‌టాప్ వినియోగించడం మంచిది.

### వేరే ఇ-మెయిల్

ప్రతిసారీ స్టోరేజీ నిండిపోవడం, దాంతో ముఖ్యమైన మెయిల్స్ ఆగిపోవడం వంటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఇ–మెయిల్ వాడుకోవడం మరో పద్ధతి. సెకండ్ ఇ–మెయిల్ ఐడీకి ఫొటోలు, వీడియోలు బ్యాకప్ చేసి.. మీరు రెగ్యులర్‌గా వాడే మెయిల్‌ను కేవలం మీ అవసరాలకు మాత్రమే ఉపయోగించుకుంటే స్టోరేజీ సమస్య తలెత్తదు.


### మరికొన్ని టిప్స్

గూగుల్ ఫొటోస్ బ్యాకప్‌కి మీ కెమెరా ఫోల్డర్‌ను మాత్రమే జోడించండి. ఇతర ఫోల్డర్లు కూడా బ్యాకప్ చేస్తే త్వరగా స్టోరేజీ నిండిపోతుంది.

గూగుల్ స్టోరేజీ నిండిపోయినప్పుడే డిలీట్ చేయడం కంటే వీలుదొరికినప్పుడల్లా అవసరం లేనివి డిలీట్ చేయడం ప్రయోజనకరం.

ఎక్కువగా ఫొటోలు తీసేవారు గూగుల్ స్టోరేజీ త్వరగా నిండిపోతుందని భావిస్తే మాన్యువల్‌గా మీకు అవసరమైనవి మాత్రమే బ్యాకప్ చేయండి.

ముఖ్యమైన డాక్యుమెంట్లను గూగుల్ డ్రైవ్ కాకుండా ప్రభుత్వం అందిస్తున్న డిజీలాకర్‌ను ఉయోగించడం మంచి పద్ధతి.



## బ్యాంకు ఎఫ్‌డీల కంటే ఈ ప్రభుత్వ పథకాల్లోనే


# అధిక వడ్డీ

ఇన్వెస్ట్‌మెంట్ అనగానే ఎక్కువ మందికి మొదట గుర్తొచ్చేది ఫిక్స్‌డ్ డిపాజిట్లే . భద్రత, కచ్చితమైన రాబడి రావడం వల్ల ఎక్కువమంది ఎఫ్‌డీల వైపు మొగ్గుచూపుతుంటారు. ఆర్‌బీఐ మూడు దఫాల్లో రెపో రేటును 100 బేసిస్ పాయింట్లు మేర తగ్గించింది. దీంతో ఇన్నాళ్లు అధిక వడ్డీ అందించిన బ్యాంకులు.. ఆర్‌బీఐ నిర్ణయం తర్వాత ఎఫ్‌డీ రేట్లను తగ్గించేశాయి. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీ, ఐసీఐసీఐ సహా దాదాపు అన్ని బ్యాంకులూ వడ్డీ రేట్లలో కోత పెట్టాయి. దీంతో పోస్టల్ టైమ్ డిపాజిట్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ వంటి చిన్న మొత్తాల పొదుపు పథకాలు ఇప్పుడు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ కింద చేసే డిపాజిట్లకు 7.5 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ కింద చేసే డిపాజిట్లకు 7.7 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌లో చేసే డిపాజిట్లకు 8.8 శాతం వడ్డీని కేంద్రం అందిస్తోంది. ఈ పథకాలు ఐదేళ్ల కాలపరిమితితో వస్తున్నాయి. ఇదే కాలపరిమితికి ప్రముఖ బ్యాంకులు అందిస్తున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లను పరిశీలిస్తే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.3 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.8 శాతం వడ్డీ అందిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 6.4 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.9 శాతంబీ ఐసీఐసీఐ బ్యాంకు 6.6 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.1 శాతంబీ పంజాబ్ నేషనల్ బ్యాంకు 6.5 శాతం, సీనియర్ సిటిజన్లకు 7 శాతం వడ్డీ చొప్పున అందిస్తున్నాయి. పోస్టాఫీసు పథకాల అసలు, రాబడులపై కేంద్రం హామీ ఉంటుంది. అయితే, వీటిలో కనీస పెట్టుబడులు, కొన్ని పథకాలకు గరిష్ఠ పెట్టుబడిపై పరిమితి ఉంటుంది. బ్యాంకు ఎఫ్‌డీలను కూడా సురక్షిత పెట్టుబడి సాధనంగా పరిగణిస్తారు. రెపో రేటుకు అనుగుణంగా వడ్డీ రేట్లను సవరిస్తుంటాయి. అయితే, రెగ్యులర్ కమర్షియల్ బ్యాంకులతో పోలిస్తే కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అధిక వడ్డీ రేటును అందిస్తున్నాయి. వీటిలో పెట్టుబడులపై డిపాజిట్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (%ఙ×జ+%) కింద రూ.5 లక్షల వరకు బీమా హామీ ఉంటుంది. కాబట్టి ఆ పరిమితికి మించకుండా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో పెట్టుబడులు చేస్తే అధిక ప్రయోజనం పొందొచ్చనేది నిపుణులు చెప్పే మాట.

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

## రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం

# ముంబై తారల ఆసక్తి



సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మోహమే చూడని అమిర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు– రీసెంట్లీ– పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.





## రాజాసాబ్ ముగింపులో ప్రభాస్

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు– సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు– సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు–గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

## ఐశ్వర్యారాయ్‌తో

# విడాకులంటూ ప్రచారం

### స్పందించిన అభిషేక్ బచ్చన్



**ముంబయి:** బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్, నటి ఐశ్వర్యారాయ్ విడిపోతున్నారంటూ కొంతకాలంగా సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా అభిషేక్ బచ్చన్ పరోక్షంగా స్పందించారు. సోషల్‌మీడియా ప్రచారాలకు తాము అంతగా ప్రాధాన్యం ఇవ్వమన్నారు. ఆన్‌లైన్ వేదికగా వచ్చే పోస్టులు, కామెంట్స్ తమపై ప్రభావం చూపించ వన్నారు. "వర్క్‌కు సంబంధించిన చాలా విషయాల గురించి మా కుటుంబమంతా చర్చించుకుంటాం. అలా అని దానికే ప్రాధాన్యం ఇవ్వం. వేరే విషయాల గురించీ మేము మాట్లాడుకుంటాం. సినీ రంగానికి చెందిన కుటుంబంలో పుట్టి పెరిగాను. దానివల్ల ఎలాంటి విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి, ఎలాంటి విషయాలను వదిలేయాలనే దానిపై నాకంటూ ఒక అవగాహన ఉంది. సోషల్‌మీడియాలో వచ్చే వార్తలు నాపై ఏరకంగానూ ప్రభావం చూపించవు. మరో విషయం ఏమిటంటే.. మా అమ్మ, నా భార్య బయట ప్రపంచం చేసే వ్యాఖ్యలను మా కుటుంబంలోకి తీసుకురారు" అని అభిషేక్ బచ్చన్ తెలిపారు. తమ కుటుంబమంతా సంతోషంగా జీవిస్తున్నట్లు వెల్లడించారు. 1995లో స్విట్జర్లాండ్‌లో తాను మొదటిసారి ఐశ్వర్యను కలిశానని చెప్పారు. "మా నాన్న నటించిన ఓ సినిమా షూట్ కోసం స్విట్జర్లాండ్ వెళ్లినప్పుడు.. బాబీదేవోల్ వల్ల అక్కడ ఐశ్వర్యను కలిశా. బాబీదేవోల్, ఐశ్వర్య ఓ సినిమా షూట్ కోసం అక్కడికి వచ్చారు. మేమంతా కలిసి డిన్నర్‌కు వెళ్లాం. ఆ సమయంలో ఆమెతో చాలా విషయాలు మాట్లాడాను. అయితే నా మాటలు తనకు సరిగ్గా అర్థం కాలేదని చాలా కాలం తర్వాత ఆమె నాతో చెప్పింది" అని అన్నారు. అనంతరం తమ కుమార్తె ఆరాధ్య గురించి మాట్లాడారు. ఆరాధ్యకు ఫోన్ లేదని అన్నారు. "ఆరాధ్య.. మా కుటుంబ గౌరవం, సంతోషం. ఆమె విషయంలో మేము ఎంతో సంతోషంగా ఉన్నాం. తనకు ఫోన్ లేదు. ఏ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లోనూ ఖాతా లేదు. తన వ్యక్తిత్వానికి మేము ఇబ్బంది కలిగించాలనుకోవడం లేదు. తనొక అద్భుతమైన మహిళగా అభివృద్ధి చెందుతోంది. ఆ క్రెడిట్ పూర్తిగా ఐశ్వర్యకే ఇస్తా" అని చెప్పారు.



## ఫిష్ వెంకట్‌కు ప్రభాస్

# సాయం అంటూ ప్రచారం

### అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం

**హైదరాబాద్:** తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు.

# అనుష్క అభిమానులకు నిరాశ..



## 'ఘాటి' మరోసారి వాయిదా

అగ్ర కథానాయిక అనుష్క శెట్టి అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమెను తిరిగి వెండితెరపై చూడాలని ఆశించిన ప్రేక్షకులకు మళ్లీ ఎదురుచూపులే మిగిలాయి. ఆమె ప్రధానపాత్రలో నటిస్తోన్న 'ఘాటి' సినిమా మరోసారి వాయిదా పడింది. సుమారు వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్లు టీమ్ నేడు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "సినిమా ఒక జీవనదిలాంటిది.. అది ప్రవహిస్తుంటుంది. 'ఘాటి' కేవలం సినిమా మాత్రమే కాదు. ఇది ఒక ప్రతిధ్వని.. ఒక అడవి గాలి.. మట్టి నుండి పుట్టిన కథ. ప్రతి ఫ్రేమ్‌ను మీకు అద్భుతంగా అందించాలనే ఉద్దేశంతో ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం. ఈ నిరీక్షణ మీకు ఎప్పటికీ గుర్తుండిపోయే, మధురమైన అనుభూతిని అందిస్తుందని మేము నమ్ముతున్నాం. ఈ ప్రయాణంలో మీరు మాపై చూపించిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు" అని టీమ్ పేర్కొంది. 2023లో విడుదలైన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' తర్వాత అనుష్క నటిస్తోన్న చిత్రమిది. కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రంగా ఇది సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. 'వేదం' తర్వాత అనుష్క – క్రిష్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిదే కావడం విశేషం. యాక్షన్ క్రైమ్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. విక్రమ్ ప్రభు, రమ్య కృష్ణ, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. అనుష్కతో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఇటీవల విక్రమ్ ప్రభు స్పందించారు. ఈ సినిమా కోసం తాను 8 కిలోల బరువు తగ్గానని చెప్పారు. అనుష్కతో కలిసి వర్క్ చేయడం ఎంతో సరదాగా ఉందన్నారు. ఆమె నుంచి నటనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. మాదకద్రవ్యాల మాఫియా నేపథ్యానికి ఓ బలమైన సామాజిక అంశాన్ని ముడిపెట్టి క్రిష్ ఈ కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వేసవి కానుకగా ఏప్రిల్ 18న దీనిని విడుదల చేయాలని టీమ్ తొలుత భావించింది. అయితే అనివార్య కారణాల వల్ల అది వాయిదా పడింది. దీంతో జులై 11న విడుదల చేస్తామని టీమ్ ప్రకటించినప్పటికీ మరోసారి వాయిదా వేసింది. వీఎఫ్ఎక్స్ వర్క్స్ కారణంగా ఇది వాయిదా పడినట్లు సమాచారం.




## ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్–టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

## హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్



టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు– సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో–డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.



## 'రామాయణ'లో మండోదరిగా కాజల్

బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్టులలో 'రామాయణ' ఒకటి. నితీష్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతమ్మ తల్లిగా, కాజల్ మండోదరిగా నటిస్తోంది. ఇక రవి దూబే, సన్నీ డియోల్ వంటి స్టార్ యాక్టర్స్ కీ రోల్ ప్లే చేస్తున్న ఈ మూవీకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి వచ్చిన గ్లింప్స్ సినిమాపై మరింత హైప్ పెంచేశాయి. అయితే ప్రజెంట్ ఈ మూవీలో సీతమ్మ క్యారెక్టర్ పోషిస్తున్న సాయి పల్లవి పై భారీగా ట్రోల్స్ చేస్తున్నారు. రావణుడికి(యష్) మండోదరి(కాజల్) లాంటి భార్య ఉండగా ఆ ఉడత మొహం లాంటి సాయి పల్లవిని కిడ్నాప్ చేస్తాడా అని, మండోదరిగా అప్సరస లాంటి కాజల్‌ని పెట్టుకుని రావణుడు సాయి పల్లవిని కిడ్నాప్ చేస్తే కన్వీన్సింగ్‌గా ఉండదు, కామెడీగా ఉంటుంది అని తెగ ట్రోల్స్ చేస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com